ఘనంగా పస్కరాజుల పండుగ

బోర్లంలో గ్రామంలో దేవతలకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 2 : వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు పస్కరాజుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సమేతంగా గ్రామ శివారులో వనభోజనాలకు తరలివెళ్లారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో పస్కరాజుల పండుగను నిర్వహించి వనభోజనాలకు వెళ్లడం అనవాయితీగా వస్తున్నదని గ్రామ పెద్దలు తెలిపారు. దేవతామూర్తులకు ప్రత్యేన నైద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు మన్నె సాయిలు, గంగాధర్, డాక్టర్ సాయిలు ఉన్నారు.

ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు

భిక్కనూరు, ఆగస్టు 2 : అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను పట్టుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. భిక్కనూరు శివారులో ఉన్న ఫార్మా కంపెనీ దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా పెద్దపల్లి నుంచి భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకొని లారీ డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక, పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

విద్యార్థులకు యూనిఫామ్స్‌ను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్

బాన్సువాడ టౌన్, ఆగస్టు 2 : పట్టణంలోని పోలీస్‌లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ గంగాధర్ శుక్రవారం స్కూల్ యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

భిక్కనూరు, ఆగస్టు 2 : జిల్లాస్థాయి రన్నింగ్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ చూపినట్లు కోచ్ భరత్ తెలిపారు. భిక్కనూరుకు చెందిన నిరీక్షణ అండర్-14 విభాగంలో 400 మీటర్ల పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. భరత్ రాజ్ 400 రన్నింగ్ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించారు. రవళి అండర్-16 విభాగంలో 400 మీటర్ల రన్నింగ్ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.

నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

బిచ్కుందలో సూచనలు చేస్తున్న డీఎల్పీవో నాగరాజు

ఎల్లారెడ్డి రూరల్/గాంధారి/ పెద్దకొడప్‌గల్/ మద్నూర్/బాన్సువాడ/నస్రుల్లాబాద్/బిచ్కుంద, ఆగస్టు 2: ఇంట్లో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులు, వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. పలు గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను నిర్వహించారు. నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీవో ప్రకాశ్ పాల్గొన్నారు. ఆరోగ్య సూత్రాలను వివరించారు. గాంధారి మండలం తిమ్మాపూర్, కాయితీ తండాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి బావయ్య, ఎంపీడీవో రాజేశ్వర్ పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తిమ్మాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు పోషకాహారం అందించాలన్నారు. ఎంపీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్, బేగంపూర్, కాస్లాబాద్, వడ్లం తదితర గ్రామాల్లో ఎంపీవో లక్ష్మీకాంత్‌రెడ్డి పర్యటించారు. మద్నూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు కలిసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాన్సువాడ పట్టణంలోని 11 వార్డులో కౌన్సిలర్ లింగమేశ్వర్, నస్రుల్లాబాద్ మండలంలోని కంశెట్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఎంపీవో సూర్యకాంత్, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. బిచ్కుందలో డీఎల్పీవో నాగరాజు వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

బాన్సువాడ, ఆగస్టు 2 : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అసాద్ ఫారుఖ్ బామాది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సహకారంతో కలెక్టర్ ఆశీష్ సంగ్వా న్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఉద్యోగ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2 : కామారెడ్డి పట్టణ పరిధిలోని టేక్రియాల్ వద్ద ద్విచక్ర వాహనం పైనుంచి పడి ఒకరు మృతి చెందారని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దేవునిపల్లికి చెందిన గైని రాజేశ్వర్(34) భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నట్లు తెలిపారు. రోజూ మాదిరిగానే గురువారం రాత్రి దేవునిపల్లిలోని తన ఇంటి నుంచి బైక్‌పై బయల్దేరి టేక్రియాల్ బైపాస్ వద్ద అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

భిక్కనూరు, ఆగస్టు 2 : మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన దండుగుల సత్యం(42) వాహనం ఢీకొనడంతో మృతి చెందాడని స్థానికులు శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన దండుగుల సత్యం రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారని స్థానికులు తెలిపారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

పుల్కల్‌లో మాట్లాడుతున్న ఎంపీహెచ్‌ఏ సంగీత

లింగంపేట/ రామారెడ్డి/ బిచ్కుంద/ నాగిరెడ్డిపేట/బాన్సువాడ టౌన్, ఆగస్టు 2: లింగంపేట మండల కేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీని తీశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హారతి, అంగన్‌వాడీ టీచర్ సుచరిత తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్ఎం మహేశ్వరి, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు. బిచ్కుంద మండలంలోని పుల్కల్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపీహెచ్ఏ(మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్) సంగీత తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గంగామణి, ఆశ కార్యకర్త బాలమణి తదితరులు పాల్గొన్నారు. గోపాల్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త తులసి పాల్గొన్నారు. బాన్సువాడ మాతా-శిశు దవాఖానలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాన్సువాడ సెక్టర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్య, ఐసీడీఎస్ సిబ్బంది షహనాజ్, మాధురి, నిర్మల, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నౌసీన్, అంగన్‌వాడీ టీచర్లు, బాన్సువాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

స్థలాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ, ఆగస్టు 2 : పట్టణంలోని పలు వార్డుల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో తాగునీటి ట్యాంకుల నిర్మాణం కోసం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కృషితో రూ.52 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. పట్టణంలోని జూనియర్ కళాశాల, గూడెం గల్లీ, మేకల మల్లారెడ్డి వెంచర్, కోటగల్లిలో దుర్గమ్మ ఆలయం గుట్ట, తహసీల్ కార్యాలయ సమీపంలో, సరస్వతీ నగర్‌లో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, విండో చైర్మన్ కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, నార్ల రవీందర్‌గుప్తా, పరిగె మోహన్‌రెడ్డి, గుడాల నగేశ్, కౌన్సిలర్లు నర్సుగొండ, లింగమేశ్వర్, ఆమేర్ చాహుస్ తదితరులు ఉన్నారు.

పల్లె ప్రగతి పనుల పరిశీలన

బీబీపేట్, ఆగస్టు 2: మండలంలోని మాందాపూర్‌లో పల్లె ప్రగతి పనులను ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో కృష్ణ పరిశీలించారు. గ్రామాల్లో పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుంగుబాయి, పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నస్రుల్లాబాద్, ఆగస్టు 2 : బీర్కూర్ మండలం చించొల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన జి.శ్వేత కుటుంబ సభ్యులకు రూ.27వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ విండో చైర్మన్ కృష్ణా రెడ్డి, నాయకులు కాంతురెడ్డి, బోయిని శంకర్, గొండ్ల శ్రీనివాస్, దొంతురాం కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాచారెడ్డి, ఆగస్టు 2 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని బీజేపీ జిల్లా కార్యదర్శి పెరిక వెంకటేశ్ అన్నారు. మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎస్సీరోడ్‌లో శుక్రవారం బీజేపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సురేశ్, నర్సింహులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2 : జిల్లా కేంద్రంలో అగ్నిమాపక సిబ్బంది భవిత హైస్కూల్, హౌసింగ్ బోర్డు కాలనీలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్, కామారెడ్డి స్టేషన్ అధికారి సయ్యద్ మహ్మద్‌అలీ, ప్రిన్సిపాల్ గురుచరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌమార దశలో వచ్చే మార్పులపై..

బీబీపేట్, ఆగస్టు 2 : బీబీపేట్‌లోని బాలుర ఉన్నత పాఠశాల, యాడారం, దోమకొండ మండల కేంద్రంలోని అంబారీపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు కౌమార దశలో జరిగే మార్పులపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ డివిజన్ కో-ఆర్డినేటర్లు రాణి, రమేశ్, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

కామారెడ్డి రూరల్, ఆగస్టు 2 : కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జావెలిన్ త్రో డే సందర్భంగా జిల్లాస్థాయిలో క్రీడాకారులకు పోటీలను ఇందిరా గాంధీ స్టేడియంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని సభ్యుడు కేపీ అనిల్‌కుమార్ తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 2: ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రామారెడ్డి ఎస్సైగా నరేశ్

రామారెడ్డి, ఆగస్టు 2: రామారెడ్డి ఎస్సైగా నరేశ్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. మెదక్ జిల్లా పాపన్నపేట్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. స్థానిక పోలీసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రాజంపేట ఎస్సైగా పుష్పరాజ్..

రాజంపేట్, ఆగస్టు 2 : రాజంపేట ఎస్సైగా పుష్పరాజ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు విధులు నిర్వహించిన ఎస్సై సంపత్ కామారెడ్డి డీపీవోకి బదిలీపై వెళ్లగా నర్సాపూర్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన పుష్పరాజ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 2: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు కొండంబొట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చన, లలిత సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు కొనసాగాయి. మడూరి రాజులు, గోరంటి లక్ష్మణ్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి, ఆగస్టు 2: ఎల్లారెడ్డి పట్టణంలో శుక్రవారం బీజేపీ మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్దెడ్డి నర్సింహులు, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, నాయకులు మర్రి బాల్‌కిషన్, ఎస్ఎన్ రెడ్డి, సతీశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. గాంధారిలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు తానాజీరావు, జిల్లా ఉపాధ్యక్షుడు విఠల్, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు కాట్రోత్ రవి, మండలాధ్యక్షుడు మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజంపేటలో సంబురాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్లారెడ్డిలోమంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ సంబురాలు

రామారెడ్డి/ లింగంపేట/ పెద్దకొడప్‌గల్/ ఎల్లారెడ్డి రూరల్/ నాగిరెడ్డిపేట/ రాజంపేట, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) నాయకులు సంబురాలు చేసుకున్నారు. రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు యాదన్న ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేశారు. మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, నాయకులు రాజనర్సయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు గంగారాం, భూపతి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ 30 ఏండ్లపాటు పోరాడారని అన్నారు. వర్గీకరణకు కృషిచేసిన ప్రభుత్వాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లేగల రాజు, కాశీరాం, శంకర్, అశోక్, రాములు, సాయిరాం, ఊషయ్య, సాయిలు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, మాదిగ దండోరా నాయకులు బలరాం, మారుతి, యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. రాజంపేటలో ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు, రాజంపేట, రామారెడ్డి మండలాల మహిళా అధ్యక్షురాళ్లు సుజాత, లావణ్య, అధ్యక్షుడు సాయిలు, సాయవ్వ, కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు సంబంధించి 59 కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతాయని ఆనందం వ్యక్తం చేశారు. నాయకుడు కంతి పద్మారావు తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ రాజ్‌దాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. నాయకులు బాబూరావు, వెంకన్న పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సీఎం సభకు తరలిన టీచర్లు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 2: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు పలు మండలాల నుంచి ఉపాధ్యాయులు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. ఎల్లారెడ్డి మండలం నుంచి 43మంది ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు వెళ్లారు.

ఇబ్బంది పడ్డ విద్యార్థులు..

గాంధారి, ఆగస్టు 2: ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన పలువురు ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో నిర్వహించిన సీఎం సభకు తరలివెళ్లారు. దీంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. తరగతులు సరిగా నడవక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

చినుకు పడితే చిత్తడే..

డోంగ్లీ, ఆగస్టు 2: చిత్రంలోని ఈ దారి ఏ మారుమూల పల్లెకు వెళ్లేదో అనుకుంటే పొరపాటే. మండలంలోని లింబూర్ గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద ఏర్పడ్డ గుంత ఇది. మద్నూర్, జుక్కల్ ప్రాంతాల నుంచి బోధన్, నిజామాబాద్ వెళ్లే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. అధికారులు కూడా ఈ రహదారి మీదుగా ప్రయాణం సాగిస్తుంటారు. కానీ రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలనే ఆలోచన వారికి రాకపోవడం విడ్డూరం. ఇక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గుంతలను పూడ్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

లింబూర్ గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద ఇదీ రోడ్డు పరిస్థితి

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బిచ్కుంద, ఆగస్టు 2: బిచ్కుందలోని ఐటీఐలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 12వ తేదీ వరకు http://ititelangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఫోన్ నంబర్‌తోపాటు ఈ-మెయిల్ ఐడీ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9640228856 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

భిక్కనూరు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా జ్యోతిర్మయి రాధాదేవి

భిక్కనూరు, ఆగస్టు 2 : భిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జ్యోతిర్మయి రాధాదేవి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన శ్రీనాథ్ నిజామాబాద్ జిల్లా ధర్పల్లి జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లోని బోరబండ జూనియర్ కళాశాలలో పనిచేసిన జ్యోతిర్మయి రాధా దేవిని నియమించారు.

గాంధారి నేతకు బీజేపీ బాధ్యతలు

గాంధారి, ఆగస్టు 2: బీజేపీ గిరిజన మోర్చా జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌తోపాటు ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జిగా గాంధారి మండలం పెద్దగుజ్జుల్ తండాకు చెందిన కాట్రోత్ రవి నియమితులయ్యారు. నియామకపత్రాన్ని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ శుక్రవారం రవికి అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-325779-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోస్టల్ పథకాలపై అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోస్టల్ అధికారి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 2: తపాలా శాఖ కల్పిస్తున్న పలు పథకాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తపాలాశాఖ ఓవర్సీస్ మహబూబ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుట్ల గ్రామ ప్రజలకు పోస్టల్ పథకాలు, సేవలపై ఆయన శుక్రవారం అవగాహన కల్పించారు. పోస్టాఫీస్‌లో ఖాతాలు తీసుకోవాలని సూచించారు.

ఉచిత వైద్యశిబిరం

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 2: మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో మత్తమాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శ